## నవల కోసం లాఠీ దెబ్బలు!

'సుమ్స్ యూనివర్సల్ రొబొట్స్' అన్న రచనతో ప్రపంచ ఖ్యాతి గడించిన చెక్ రచయిత కార్ల్ చాపెక్. ఆ నవల 'రొబొట్స్' (మరమనుషుల) నిర్మాణానికి శాస్త్రవేత్తలను ప్రేరేపించింది.

1890లో బీద కుటుంబంలో జన్మించిన చాపెక్ 'శ్వేత రోగం', 'అమ్మ' అనే నాటకాలను రచించాడు. అతని 'పాకెట్ స్టోరీస్' అన్న కథా సంపుటాలు ప్రపంచ మందలి పలు భాషల్లోకి అనువదింపబడ్డాయి.


చాపెక్ రచించిన 'పెలా మోడ్జర్‌తో యుద్ధం' అన్న నవల కోసం పాఠకులు విరగబడేవారు.. ఆ నవలను కోటా పద్ధతిపై విక్రయించడానికి ప్రభుత్వం పూనుకుంది. ఆ నవల కోసం ఎగబడే పాఠకుల సమూహాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జి చేయవలసి వచ్చింది.

చాపెక్. రచనలు వెలువడుతున్నాయంటే పాఠకులు బుక్ స్టాల్స్ ముందు క్యూలో నిల్చునేవారు. అసలు వెలకు మూడు నాలుగు రెట్లు ఎక్కువ ధరకు కొనేవారు. అంతగా ప్రజాభిమానాన్ని చూరగొన్న చాపెక్ 1938 క్రిస్‌మస్ రోజున కన్ను మూశాడు.

—జొనమద్ది హనుమచ్ఛాస్త్రి

కోమలి తల్లిదండ్రులకి ఒక్కర్తే కూతురు. వాళ్లకి చచ్చేటంత డబ్బు వుంది. అందంతో తెలివితేటలూ పోటీపడగా కోమలి ఫస్ట్‌క్లాస్‌లో ఎం.ఎ. పాసయింది.

పెళ్లి చేసుకుంటే స్వేచ్ఛ పోగొట్టుకోవాలి. పెళ్లి పీటల మీద నుంచి చచ్చేటంత వరకూ మొగుడికి తలవంచాలని తలచి 'నో మ్యారేజి' అని కోమలి 'డిక్లేర్' చేసింది.




"అమ్మా నువ్వే మా వంశోద్ధారకురాలివి. నువ్వు పెళ్లి చేసుకుంటే మేము మనవడ్ని కళ్లారా చూసి కన్ను మూస్తాము" అన్నారు కోమలి తల్లిదండ్రులు.

"నో" అంది కోమలి.

అమ్మాయి నైజం తెలిసిన వాళ్లు కాబట్టి నోరు మూసుకోక తప్పలేదు. 'పెళ్లి' అంటూ అమ్మాయి దగ్గర మళ్ళీ ప్రస్తావించకుండానే తల్లిదండ్రులిద్దరూ వయసు పైబడడంతో ఇహలోకాన్ని విడిచిపెట్టారు.

వయసులో పెళ్లి చేసుకుని వయసుని సార్థకం చేసుకునే ఆలోచనలేకపోయినా, చదువుకున్న చదువుని సార్థకం చేసుకుందామన్న ఆలోచన వుండడంతో ఒక అడ్వర్‌టైజింగ్ కంపెనీలో కోమలి ఎగ్జిక్యూటివ్‌గా చేరింది.

అదలావుండగా, అసలు కోమలి వోణీ వేయడం ప్రారంభించిన దగ్గర నుంచీ ప్రేమించడం ప్రారంభించింది - చీరలని. రోజులు పెరుగుతూ వుంటే ఆమెకు చీరలూ పెరిగాయి. కొన్న చీర కొనకుండా, కట్టిన చీర కట్టకుండా జీవిత విధానాన్ని మూడు చీరలు, ఆరు మ్యాచింగ్ జాకెట్లుగా తీర్చిదిద్దుకుంటున్న కోమలికి చేస్తున్న ఉద్యోగం ఒక వరం అయింది.

అందంగానూ, ఆకర్షణీయంగానూ కనిపిస్తూ చేయవలసిన ఉద్యోగం కావడంతో కోమలి రకరకాల చీరలని వరించడం ధరించడం మొదలుపెట్టింది.




# కన్న బిడ్డలను నిందించరాదు

ఈ దిగువ సూచించిన పట్టికలో ఒక కారణమై యుండవచ్చుగదా!

- ◎ పలుమార్లు చదివినను, చెప్పినను గ్రహించేశక్తి క్షీణించి మంద కోడి తనముగా యున్నారా!
- ◎ శ్రద్ధగా చదివి పరీక్షలు వ్రాయుటకు భీతిలేక బెదురుపుట్టుచున్నదా!
- ◎ జ్ఞాపకశక్తి క్షీణించి యున్నారా! చదువు అనగానే గగుర్పాటుతో తప్పించుకొంటున్నారా!
- ◎ శరీరకముగా గాని మానసికంతో నీరసించి కృశించి యుంటున్నారా!
- ◎ మతిమరుపువలన వస్తువులు పెట్టిన చోటును మరచి నానా అవస్థలకు గురియగుచున్నారా!

మనస్సు విరక్తి చెందినవారికి నిరుత్సాహమతులకు గుణపరచునది

'అనాక్' హోమియోపతి మాత్రలు జ్ఞాపకశక్తి పెంపొందించును.

*S. SUBRAHMANYAN, M.A., B.Sc., M.Ed.,*
*Kottur, Thanjavur Dist*
*Doughter Miss.*
*S. JANAKI First Class in B.Sc., Using 'ANAC'*

**ANAC®**

1. హరితా హోమియో స్టోర్సు షాప్ నం. 9-68 E, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్-506 660
2. సాగర్ హోమియో స్టోర్సు అబిడ్ రోడ్, హైద్రాబాద్. ఫోన్ నం: 45374
3. శిర్డి సాయి ఏజెంసీస్. డోర్. నెం. 26-15-9 ఉడతవారి స్ట్రీట్, గాంధి నగర్, విజయవాడ-520 003
4. సదాశివ మెడికల్ హాల్, హోమియో డీలర్స్. ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1
5. స్వామి హోమియో క్లినిక్ & స్టోర్స్, వేంకటేశ్వర టాకీసు ఎదురుగా, గుంతకల్లు-515 801
6. శ్రీనివాసా హోమియో స్టోర్సు, 4/358-B1, నాగరాజపేట, కడప-516 001
7. బాలాజీ మెడికల్ స్టోర్సు, కందుకూరు, ప్రకాశంజిల్లా-523 105
8. స్వాతి ఏజెన్సీస్, హోమియో మెడికల్ షాప్, తుని రోడ్డు, నర్సీపట్నం-531 116, విశాఖజిల్లా
9. శ్రీనివాసా హోమియో స్టోర్స్, ఇన్‌సైడ్ క్రొత్త అజంతా లాడ్జ్ బిల్డింగ్, పాత బస్‌స్టాండ్ కర్నూలు-518 001 (A.P)
10. నవోదయా ఏజెన్సీస్, కాలేజిరోడ్ సర్కిల్, కదిరి-515 591, అనంతపురంజిల్లా AP.
11. హోమియో డ్రగ్ స్టోర్స్. పెద్ద మసీదువద్ద ఒంగోలు-523 001 ప్రో: డా॥ A. కరీం

పిల్లలకు రూ. 10/- (10 వయస్సు లోపల) పెద్దవారికి రూ. 15/-
రిజిష్టర్ ఖర్చు: 1 సీసా రూ. 6-00
రిజిష్టర్ ఖర్చుతోచేర్చి M.O. చేయవలెను.
V.P.P. స్వీకరించబడదు.
నకిలి చూసి మోసపోవద్దు.

**HOMEO CLINIC & RESEARCH CENTRE** 5, FIRST ST., SEETHA NAGAR, NUNGAMBAKKAM, MADRAS-600 034.
STOCKISTS INVITED FROM UNREPRESENTED DISTRICTS




ఇవాళ ॰ మలి ఏ రకం చీర కద్తుంది, ఎలా కట్టు ంది, అది ఎంత ఖరీదు వుంటుంది అని ఆపరేటల్, ఇందు దాకా అందరికీ అదే రోజా వారీ 'సమస్య' అయిపోయింది.

చీరలు 'సెంచరీలు' దాటి 'థంజడ్స్'లోకి రావడంతో కోమలి నాలుగు గ్రాదెజ్ బీరువాలు కొనక తప్పలేదు. ఆ చీరలని సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధా తీసుకోకా తప్పలేదు. 'నాఫ్తలిన్ బాల్స్' బీరు వాలలో వేయడం, అప్పుడప్పుడు చీరలని తీసి దులిపి ండలో పెట్టడం, కొన్ని ఇంట్లోనే వుతికి స్వయంగా ప్రీ చేయడం, మరి కొన్నిటిని డ్రై క్లీనింగ్‌కి ేయడం, ఎంత గ్రాదేజ్ బీరువా అయినా ఏమర ాటుగా వున్నప్పుడు ఎలకలు దూరకుండా ఒక కంట ని పెట్టడం.... అలా తన టైంని చీరలకే వినియోగించవలసి రావడంతో ముప్పయి ఏళ్లకే కోమలి ెక్కి శల్యమైపోవడం ప్రారంభించింది. చీరలు మయిపోతాయో అని బెంగతో కోమలి తిండి నవడం మానేసింది. కోమలికి నిద్రపట్టడం మానేసింది. కళ్ల క్రింద నల్లచారలు, తలలో తెల్ల వెంట్రుకలు కనిపించడం ప్రారంభించాయి. ముప్పయి ఏళ్లకే కోమలి ఉద్యోగం నుంచి రిటైర్ అయిపోవలసి వచ్చింది - మరి ఆ ఉద్యోగం అటు వంటిది.

అయినా చిరల మీద కోమలికి మమకారం చావ లేదు. ఆ మమకారం చావకుండానే పాపం కోమలి చనిపోయింది.

అప్పటికే కోమలి విల్లురాసి వుంచింది. తన స్థిర చరాస్తులని ఒక అనాథాశ్రమానికి రాసింది. పన్నెండువందల అరవై మూడు చీరలని (ఇవి ప్రత్యేక ఆస్తులు) అందంగా వుండి, చీరలు కొనుక్కో డానికి ఆర్థిక స్తోమతలేని యువతులకు రెండుకి తగ్గకుండా నాలుగుకి మించకుండా పంచిపెట్టమని కోరింది!

తాజీ ప్రసాద్



## శాంతి భద్రతలు

నెహ్రూజీకి ప్రజలంటే పంచ ప్రాణాలు. వాళ్ళతో కలిసిమెలిసి వుండటం అంటే అతనికెంతో సరదా. ఒక బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు గుమిగూడి వుండగా నెహ్రూజీ వేదిక నుండి దిగివచ్చి వాళ్ళతో తిరుగుతూ మాట్లాడటం మొదలెట్టాడు. ప్రజలంతా తోసుకొని వచ్చి నెహ్రూజీని చుట్టు ముట్టారు. పోలీసులు వాళ్ళని వెనక్కి తోయటం, ప్రజలు ప్రతిఘటించడంతో పెద్ద గందరగోళం మొదలయింది.

అప్పుడు నెహ్రూజీ ఆ రాష్ట్ర హోం మంత్రితో- "శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాసేపు మా పోలీసులను బైటికి దూరంగా పంపిస్తే బాగుంటుం దేమో!" అని అనడంతో రాష్ట్ర హోం మంత్రి, పోలీసు ఉన్నతాధికారులు, చుట్టూ వున్న ప్రజలు విరగబడి నవ్వారు.

— కోలార్ కృష్ణ అయ్యర్

## వాడు

నీ గుండె లోతుల్లోకి
అ మ్మా! అంటూ ప్రవేశించి
నీ రక్తాన్ని తాగి
ఆయుష్షు పెంచుకుంటాడు.
నీ కొంగు చాటునే
దశాబ్దాలపాటు
పగళ్ళూ రాత్రుళ్ళూ దాక్కున్నవాడు
ఎ చిన్ని ప్రపంచాన్ని బద్దలు చేసుక
భూ మీద పడ్డాడో
ఏ రక్తపు ఏరులు పారించి
కళ్ళు తెరిచాడో
ఆ చిన్ని ప్రపంచాన్ని తిమిరంలో
కలిపేస్తాడు.
ఆ రక్తంతో అనుబంధం చంపేస్తాడు.
అవును
వాడి నాన్న పెళ్ళానివి నువ్వు

—"నిశి"




"నీకీ మధ్య సినిమాలు షికార్లు ఎక్కువై నట్టున్నాయి. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి, జాగ్రత్తగా చదువు. ఏం నీకే! వినపడుతుందా" గద్దించాడు శంకర్రావు.

అలాగే అన్నట్టు తలవూపాడు ప్రసాదు. "నీ గారాబమే వాణ్ణి అలా తయారు చేసింది" అని భార్యను కసిరి, "ఒరేయి ఇవాళ కనీసం పది గంటల వరకైనా చదవాలి" అని ప్రసాదుతో చెప్పి చెప్పులేసుకుని బయటకు వెళ్లాడు.

తండ్రి అటు వెళ్లగానే తల్లి పక్కకు చేరి గునుస్తూ 'పరీక్షలు వస్తున్నాయిగా మళ్లీ పరీక్షలు అయ్యేవరకు సినిమాకు వెళ్లను" అని బతిమాలు కున్నాడు. "మధ్యలో మీ నాన్నగారు వస్తే..." సందేహం వెల్లడి చేసింది ఆ ఇల్లాలు. "నాన్నగారు ఎవరి పెళ్లికో వెళ్లాలని భోజనానికి రానని నీతో చెప్పారు కదా" ఇంక. ఇప్పుడిప్పుడే రారన్న ధోరణిలో చెప్పాడు ప్రసాదు.

"సరే అయితే ఇదే పరీక్షలయ్యే లోపల ఆఖరి సినిమా! జ్ఞాపకం వుంచుకో. రేపటి నుంచి బాగా, చదవాలి" గుర్తు చేస్తూ అన్నది. అలాగే అంటూ తన స్నేహితుడు ప్రభాకరు కొరకు పరుగెట్టాడు.

ఇద్దరూ కలిసి సినిమాహాల్లో ప్రవేశించారు. అప్పటికే న్యూస్ రీలు ప్రారంభించడం వల్ల హాలంతా చీకటిగా వుంది. రెండు సీట్లు చూసుకుని ఇద్దరు స్నేహితులు కూర్చున్నారు. సినిమా ఆసక్తిదాయకంగా వుండడంతో దీక్షగా చూడడంలో లీనమయ్యాడు ప్రసాదు.

విశ్రాంతి అన్న అక్షరాలు తెరపై పడి లైట్లు వెలిగాయి. బయటకు వెళ్దాం అనే వుద్దేశ్యంతో పైకి లేచి ప్రక్కకు చూసిన ప్రసాదు విద్యుత్ ఘాతం తగిలిన వాడిలా బిగుసుకు పోయాడు. కారణం ప్రక్క సీట్లో ఎవరితోనో సినిమాకు వచ్చి తన వైపే చూస్తున్న తండ్రి!

— పెన్మెత్స శ్రీకాంత్ రాజు